RNI NO : TELTEL/2023/86487


# క్విక్ టుడే QUICK TODAY

బుధవారం 20 ఆగస్టు 2025 quicktodaynews.com




## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:- డాక్టర్ సుచరిత

**వేములపల్లి ఆగస్టు19( క్విక్ టుడే న్యూస్)**



ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు, అంటు రోగాలు వ్యాప్తి చెందే పరిస్థితులు ఎక్కువగా ఉంటాయి కాబట్టి మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టర్ సుచరిత అన్నారు.వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఇంటి పరిసరాలలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని,తాగి పడేసిన కొబ్బరి బోండాలలో నీరు నిలువ ఉండడంతో అందులో దోమలు త్వరగా వృద్ధి చెందుతాయని అన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండడం ద్వారా డెంగ్యూ సంబంధించిన దోమలు మంచి నీటిలోనే త్వరగా వృద్ధి చెందుతాయని ఇంటి పరిసరాలను ఎప్పుడూ పొడిగా ఉండేలా చూసుకోవాలని అన్నారు.

## మండల కేంద్రంలో బోధనాభ్యాస సామాగ్రి మేళా కార్యక్రమం



**వేములపల్లి ఆగస్టు 19( క్విక్ టుడే న్యూస్)**



మంగళవారం రోజున మండల స్థాయి బోధన అభ్యాస సామాగ్రి మేళ కార్యక్రమాన్ని వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిదులుగ మండల తహసిల్దార్ బి.హేమలత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.జితేందర్ రెడ్డి,మండల విద్యాధికారి బి.లక్ష్మణ్ నాయక్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.రమేష్ పాల్గొనడం జరిగింది.ఈ మేళాలో18 పాఠశాలల సంబంధించిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బోధనాభ్యాస మేళాలో ప్రదర్శించిన మోడల్లను కార్యక్రమానికి హాజరైన అధికారులు చూసి హర్షం వ్యక్తం చేసారు.మండల విద్యాధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులతో సన్నిహితంగ మాట్లాడుతూ సులభ పద్ధతిలో బోధనా అభ్యసన కృత్యాలను ఈ మేళ ద్వారా సాధించడం జరుగుతుందని అన్నారు. తదనంతరం బోధనాభ్యాస కార్యక్రమానికి వచ్చిన 10 ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసి జిల్లాకు పంపడం జరిగిందని అన్నారు.

## సమాజం స్వభావాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకు ఉంది

**రాయికల్ మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి**



**రాయికల్ ( క్విక్ టుడే న్యూస్ న్యూస్)**

ఆగస్టు 19 జగిత్యాల జిల్లారాయికల్ పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనోపకరణాల మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవి మాట్లాడుతూ,సమాజం స్వభావాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకు ఉందని ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని, వారు తమ బోధనా నైపుణ్యాలను మెరుగు పరచుకోవడం ద్వారా నాణ్యమైన విద్య అందించవచ్చని అన్నారు. మండల రెవెన్యూ అధికారి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులని వారి ద్వారా నే మెరుగైన సమాజం ఏర్పడుతుందని అన్నారు మండల పరిషత్ అధికారి సుష్మా మాట్లాడుతూ విద్యార్థులలో విలువలు పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు ప్రకటించారు. రాయికల్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య ఉపాధ్యాయులు కలిసికట్టుగా కృషి చేసి 2025-26 విద్యాసంవత్సరం లో మండలం లోని అన్ని ప్రాథమిక పాఠశాలల కంటే ఎక్కువగా విద్యార్థుల నమోదు చేశారని ప్రధానోపాధ్యాయులను సన్మానించారు.జిల్లా స్థాయికి ఎంపికైన 10 ఉత్తమ బోధనోపకరణాలను రూపొందించిన ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు,సర్టిఫికెట్ లు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్, జిల్లా రిసోర్స్ పర్సన్ లు రాజేంధర్, మహేష్, ఉషకోల రాము మరియు సీఆర్పీలు రవీందర్, సత్యనారాయణ. రాజేష్. తెలుగు ఉపాధ్యాయుడు చెరుకు మహేశ్వర్ శర్మ. మండలంలోని వివిధ ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం

**కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఛాయాచిత్రం**

**మనతో ఏ మాత్రం పరిచయం లేకపోయినా మనసారా నవ్వండి అంటూ ప్రోత్సహించే ఒకే ఒక్క వ్యక్తి ఫోటోగ్రాఫర్**

**ఎన్నో విలువైన రూపాలను ఇప్పటికీ ఎప్పటికీ ఏనాటికి నిలిచి ఉంచేదే ఛాయాచిత్రం.**

**పాలకుర్తి ఆగస్ట్ 19(క్విక్ టు డే న్యూస్ )**



:పాలకుర్తి లో 188 ప్రపంచ ఛాయాచిత్రం దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షుడు రాపోలు రాంబాబు. మాటల్లో చెప్పలేని మధుర జ్ఞాపకం వేయి మాటలు చెప్పలేని భావన ఫోటో మాత్రమే చెప్తుందని మన మధుర జ్ఞాపకాలని తదితరులకు అందిస్తుందని, నిత్యజీవితంలో సంఘటనలకు నిలువెత్తు సాక్ష్యం ఒక్కటేనని తెలిపారు, ఫోటోగ్రాఫర్లు తమ మనోభావాలు, భావోద్వేగాలు మరియు సామాజిక ఆలోచనలను తెలియజేయడానికి వారి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేస్తుందన్నారు.ఫోటోగ్రఫీ అంటే కాలాన్ని వెనక్కి తిరిగి చూడటం, వర్తమానం యొక్క విజయాలు మరియు సామర్థ్యాన్ని



అభినందించడం భవిష్యత్తులో ప్రపంచానికి అది ఏమి అందించగలదో ఊహించడం అన్నారు .50 సంవత్సరాల నిండిన ప్రతి ఫోటోగ్రాఫర్ కు ఆసరా పెన్షన్ ఇవ్వాలని ఫోటో స్టూడియో కు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ రాపోలు లక్ష్మణ్, సీనియర్ ఫోటోగ్రాఫర్ పట్టూరి శ్రీనివాస్, ఎడవెల్లి వెంకన్న, కార్యదర్శి గజ్జి రాజు, గుడికందుల నరేష్, చిలుముల్ల బాబు, బొమ్మగాని ప్రదీప్ కుమార్, వర్తమాన శ్రీనివాస్, పన్నీరు సంతోష్,శ్రీకాంత్, ఎలిగేటి సోమన్న, మార్గం సతీష్,కొత్తూరు మధు, చిలువేరు మహేష్, గుగ్గిళ్ళ సురేష్, చిదురాల మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు ఉచిత దినచర్య పుస్తకం


**ఇంటి పని చేయడంలో ఉపయోగపడుతుందన్న ఎంపీ డీ వో ఎస్ రవీందర్**

**డైరీ తల్లిదండ్రులకు పాఠశాలకు మధ్య వారధిలా పనిచేస్తుంది**

**విద్యార్థులందరికీ ఉచితంగా డైరీ అందించిన ఉపాధ్యాయుడు నేతి కొండయ్య**

**పాలకుర్తి ఆగస్ట్19(క్విక్ టు డే న్యూస్ ):**




జెడ్ పి ఎచ్ ఎస్ వావిలాల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత డైరీ పంపిణీ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య అధ్యక్షత వహించారు. ఈ డైరీలను పాఠశాల ఉపాధ్యాయుడు నేతి కొండయ్య స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ వారి అమ్మగారైన కీర్తిశేషులు నేతి శశిరేఖ జ్ఞాపకార్థం విద్యార్థులందరికీ డైరీలను ఉచితంగా అందించారు ఈ కార్యక్రమానికి ఎంపీ డీ వో ఎస్ రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై పిల్లలకు ఇంటిపని చేయడంలో పాఠశాలకు సక్రమంగా హాజరు కావడానికి ఉపయోగపడుతుందని తల్లిదండ్రులకు పాఠశాలకు మధ్య వారధిలా పనిచేస్తుందన్నారు. డైరీలను నేతి కొండయ్య విద్యార్థులు అందరికి బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నర్సయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అనిల్ ఉపాధ్యాయ బృందం సోమాని నాయక్,బాలాజీ, జస్సింతారాణి, జ్ఞాన కుమారి, సుగుణాదేవి,నీలకంఠం, మంజుల మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సమయానికి యూరియా అందక రైతుల అవస్థలు

**వేములపల్లి ఆగస్టు19( క్విక్ టుడే న్యూస్)**






విస్తారంగా వర్షాలు కురుస్తున్నడంతో వేములపల్లి మండల పరిధిలో రైతులు జోరుగా నాట్లు నాటుకుకోవడం జరిగింది.నాట్లు వేసిన15నుండి 20 రోజులలో యూరియా చల్లవలసి ఉంటుందని అలాగే పొలం పరిస్థితిని బట్టి యూరియా చల్లవలసిన అవసరం ఉంటుందని ప్రస్తుతం యూరియా కొరత ఏర్పడడంతో నానా అవస్థలు పడుతున్నామని రైతులు అంటున్నారు.వేముల పల్లి మండలంలో మూడు సహకార సంఘ కార్యాలయాలు ఉండగ అంతటా ఇదే పరిస్థితి ఉన్నదని రైతులు వాపోతున్నారు.ఒకవేళ యూరియా బస్తాల లోడ్లు వచ్చినా కానీ అవి ఒక్కో రైతుకి ఒకటి నుండి ఐదు బస్తాల లోపే ఇస్తుండడంతో పోలాలకి చల్లాడడానికి సరిపోవడంలేదని అంటున్న రైతులు.యూరియా కొరతపై డివిజన్ వ్యవసాయ అధికారి దిరావత్ సైదా నాయక్ ను వివరణ అడగగా:- మండలంలో వ్యవసాయ ఆధారిత రైతులు తమ సొంత బోర్లు,చెరువు ఆధారిత ప్రాంతాలలో ముందుగానే నాట్లు వేసుకోవడం జరిగిందని,అలాగే వెనివెంటనే విస్తారంగా వర్షాలు కురియడంతో రైతులు ఒక్కసారిగా నాట్లు వేయడంతో యూరియా కొరత ఏర్పడిందని అయినా కానీ పరిస్థితులకు అనుగుణంగానే మండలంలో ముందుగానే రైతులకు సరిపడా యూరియాని దిగుమతి చేసి ఉంచామని రైతులు ఒక్కసారి నాట్లు వేసుకుని యూరియా కోసం రావడంతో కొరత ఏర్పడిందని.ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఒక మండలంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా రియూరియా కొరత ఉన్నదని.రైతులు గుళిక యూరియానే నమ్ముకోకుండా నానో యూరియాను పిచికారి రూపంలో పొలానికి చల్లుకుంటే అది నారు యొక్క పై దశ నుండి వేరుదశ వరకు ఫలితం చూపెడుతుందని అన్నారు.రైతులు అదేపనిగా గుళిక యూరియాను ఉపయోగిస్తుండడంతో పొలం యొక్క అడుగు భాగాలు పలుగుడు వచ్చి రాబోయే కాలంలో భూసారం తగ్గుతుందని అన్నారు.యూరియా కొరతను రాబోయే రెండు రోజులలో పూర్తిగా నివారిస్తామని రైతులకు కావాల్సిన యూరియాని సకాలంలో అందించడానికి పై అధికారుల నుండి కిందిస్థాయి అధికారుల వరకు కృషి చేస్తున్నామని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అన్నారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
బుధవారం 20 ఆగష్టు 2025 quicktodaynews.com


# ఆరుద్రోత్సవం





**పాలకుర్తి ఆగస్ట్ 19(క్విక్ టు డే న్యూస్ )**

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పవిత్రమైనటువంటి శ్రావణమాసంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆరుద్రోత్సవాన్ని వేద పండితులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. వేద పండితులు భక్తులకు ఆశీర్వాదము, ఆశీర్వచనము చేసి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దీవించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు దేవగిరి రామన్న శర్మ, దేవగిరి సోమన్న శర్మ, లక్ష్మన్న శర్మ, దేవగిరి అనిల్ శర్మ, దేవగిరి సునీల్ శర్మ, డివిఆర్ శర్మ, నాగరాజు శర్మ పాల్గొన్నారు.

## బగలాముఖీ శక్తిపీఠంలో
# అమ్మవారికి మహాపూజలు



**శివ్వంపేట ఆగస్టు 19 (క్విక్ టు డే న్యూస్)**

దేశంలోనే ఎక్కడ లేని విదంగా ప్రపంచంలో ఎక్కడ లేని విదంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో దాతల సహకారంతో బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమై, ప్రతి నిత్యం భక్తులకు దర్శనమిస్తున్న శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి ప్రీతిపాత్రమైన మంగళవారం ఉదయం అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారికి రుద్రయామల బగలా అష్టోత్తర నామర్చనలతో హరిద్రార్చన కార్యక్రమం నిర్వహించి, అమ్మవారికి అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. తనను నమ్మిన భక్తుల ప్రతిభందకాలను తొలగించే బగలాముఖీ అమ్మవారి దర్శనం చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## తెగిపోయిన కల్వర్టును
# పరిశీలించిన మల్లేష్ గౌడ్

**శివ్వంపేట ఆగస్టు 19 (క్విక్ టు డే న్యూస్)**

శివ్వంపేట మండలంలో గత 5 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండడంతో పాంబండ, పోతులబోగూడ ప్రధాన రహదారి మధ్యలో కల్వర్టును బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు, జిల్లా కార్యదర్శి ఎరుకల బిక్షపతి, పాంబండ గ్రామ అధ్యక్షుడు దుబ్బ శేఖర్, మాజీ సర్పంచ్ గోప్యా నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఓ తల్లి ఆవేదనకు స్పందించిన ఝాన్సీ యశస్వినమ్మలు
# ఉన్నత చదువుల కోసం పేదలకు చేయూతనిస్తాం ఝాన్సీయశస్విని రెడ్డి

**వంశీ కుటుంబానికి భరోసా**

**స్థిరపడిన అనంతరం ఇతరులకు సహాయం చేయాలన్నఝాన్సీ రెడ్డి**

**వంశీ చదువులకు 50,000 రూపాయలు సాయం**



**పాలకుర్తి ఆగస్ట్ 19(క్విక్ టు డే న్యూస్ ):**

విద్యార్థి చదువులకు అయ్యే ఖర్చులను భరించేందుకు యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి విద్యార్థి కుటుంబానికి భరోసా ఇచ్చారు. మండలంలోని కొండాపురం పెద్ద తండా గ్రామానికి చెందిన భూక్య వంశీ ఉన్నత చదువుల కోసం ఢిల్లీ యూని వర్సిటీలో అడ్మిషన్ రావడంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకునే పరిస్థితి భారంగా మారిందని చదువులకు సహాయం అందించాలని విద్యార్థి అమ్మ ఝాన్సీ రెడ్డిని కోరడంతో సహృదయంతో ఝాన్సీ రెడ్డి అంగీకరించారు. సోమవారం ఝాన్సీ రెడ్డి పుట్టి నరోజు వేడు కలను పురస్కరించుకొని వంశీ చదువులకు 50,000 అంది స్తానన్నది. వంశీ కుటుంబ సభ్యులు ఝాన్సీ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత చదువుల కోసం పేదలకు చేయూతనివ్వడం లో ముందుంటాన్నన్నారు . ఉన్నత చదువులు చదివి స్థిరపడిన తరువాత ఇతరులకు సహాయం చేయడం మరచిపోవద్దన్నారు . ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడ్య మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు రాపాక సత్య నారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడ్య భాస్కర్ నాయక్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

**క్విక్ టుడే క్విక్ టుడే న్యూస్ ఎఫెక్ట్**


క్విక్ టుడే QUICK TODAY DAILY
www.quicktodaynews.com
17 Aug 2025 - Page 6

ఢిల్లీ యూనివర్సిటీలో సీటు సాధించిన తన కొడుకు ఫీజులు కట్టలేక పోతున్న ఓ తల్లి

నా కొడుకు చదువుకు సాయం చేయండి

ఓ పేద తల్లి ఆవేదన

పాలకుర్తి ఆగస్ట్ 16 (క్విక్ టు డే న్యూస్ ): ఢిల్లీ యూనివర్సిటీలో సీటు సాధించిన తన కొడుకు ఫీజులు కట్టలేక ఓ తల్లి బాధపడుతోంది. ఫీజు కట్టే చివరి తేదీ దగ్గర పడుతుండడంతో ఏం చేయాలో అర్థం కాక సతమతమవుతోంది. జనగామ జిల్లా పాలకుర్తి మండలం కొండాపురం పెద్ద తండాకు చెందిన భూక్య మాజికి ఇద్దరు కూతుర్లు, ఓ కుమారుడు ఉన్నారు. 20 ఏళ్ల నుంచి భర్తకు మతిస్థిమితం లేకపోవడంతో ఇండ్లల్లో, హొటల్లో పనిచేస్తూ మాజి తన కూతుర్లిద్దరిని డిగ్రీ వరకు చదివించి పెళ్లి చేసింది. చివరివాడైన కొడుకు వంశీని ఇంటర్ వరకు చదివించింది. ఇటీవలే వంశీ ఆలిండియా ప్రవేశ పరీక్ష రాసి ఢిల్లీ యూనివర్సిటీలో బీఏ ఆనర్స్ పొలిటికల్ సైన్స్ కోర్సులో సీటు సాధించాడు. అడ్మిషన్, హాస్టల్ ఫీజు లక్ష రూపాయలకు పైగా ఉండటంతో అంత డబ్బు కట్టలేక వంశీ ఇబ్బంది పడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే తన కొడుకు చదువుకు సహకరించాలని తల్లి మాజీ దాతలను వేడుకుంటోంది. దాతలు 7674852691 ( భూక్య కళ్యాణి) నెంబర్ కి ఫోన్ పే చేసి తన కొడుకు పై చదువులకు సహాయం చేయాలని కోరుతోంది పేద తల్లి మాజి.

# పంట నష్టాన్ని పరిశీలించిన కలెక్టర్

**శివ్వంపేట ఆగస్టు 19 (క్విక్ టు డే న్యూస్)**



శివ్వంపేట మండలంలోని పోతుల్లా బోకు కూడా. ఉసిరిక పల్లి గ్రామాలకు వెళ్లే బ్రిడ్జి భారీ వర్షాలగాను తెగిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు పడ్డ విషయం తెలిసిందే. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మంగళవారం నాడు ప్రత్యేకంగా పరిశీలించి ఏ విధంగా అంచనా ఎంత అవుతుందని అధికారులు అడిగి తెలుసుకున్నారు. వెంటనే నిర్మాణ పనులు చేపటట్టు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులు ఆదేశించారు. అదేవిధంగా గుండ్లపల్లి గ్రామ సమీపంలో ఉన్న పబ్బన కుంట కాల్వ పూర్తిగా తెగిపోవడంతో వ్యవసాయ పంట పొలాలు నీరు చేరి పంట పొలాలకు నష్టం జరిగింది ప్రత్యేకంగా పంటపొలాలను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఇరిగేషన్ శాఖ అధికారులకు నిర్మాణ పనులు వెంటనే చేపట్టే చూడాలని కూడా ఆదేశించారు. గుండ్లపల్లి బీటీ రోడ్ పై కోట్లాది రూపాయలు వేచించి రోడ్లు నిర్మాణం చేస్తుంటే రోడ్లు కేజీలతో చెడిపోవడంతో నష్టం జరుగుతుందని ఇంతకు ముందు జరగకుండా చూడాలని అధికారులకు రైతులకు ప్రజలకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహు రాజు సూచించారు.రోడ్ల నిర్మాణాలు నాణ్యతగా ఉండేటట్లు చూడాలని నువ్వు ఏం చేస్తున్నావని పంచాయతీ ఎయ్యి భాస్కరరావు పై మండిపడ్డారు. ఇంక ముందు అటువంటి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ ఏ ఈ భాస్కరరావును ఆదేశించారు. ఆయన వెంట ఆర్డిఓ మహిపాల్ రెడ్డి తాసిల్దార్ కమలాద్రి ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ. ఏవో లావణ్య ఎంపీఓ తిరుపతిరెడ్డి. ఏఈఓ. వినతి. రైతు సంఘాల జిల్లా అధ్యక్షులు మైసయ్య యాదవ్. అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.







## గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల
# నిర్వహకులదే పాలకుర్తి సీఐ వి. జానకిరామ్ రెడ్డి,ఎస్సై దూలం పవన్ కుమార్

**పాలకుర్తి ఆగస్ట్ 19(క్విక్ టు డే న్యూస్ ):**

తెలంగాణ రాష్ట్ర పోలీసు వెబ్సైట్లో గణేష్ విగ్రహాల ఏర్పాటు ఊరేగింపులకు అనుమతి కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవలన్నారు ఆన్లైన్ నందు అనుమతులు తీసుకోవడం వల్ల మండపాల ఎక్కడ ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు అనే పూర్తి సమాచారం పోలీసు శాఖ వద్ద ఉంటుందన్నారు.నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు పోలీసు భద్రత కల్పించడం సులభంగా ఉంటుందని మండపం నిర్వహణ, మండపంనకు సంబంధించిన సమాచారం సులభతరం అవుతుందన్నారు.తద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువవు తుందన్నారు. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని తెలిపినారు. లిగణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు.లి గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే.ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.నిర్దేశించిన సమయనికి నిమర్జనం పూర్తి చేయాలి.గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలి.రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.డి.జే లు ఏర్పాటు చేయరాదు.గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి.గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన ను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేసుకోవాలి.గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం.పోలీసు తనిఖీలకు సహకరించాలి, పాయింట్ బుక్ ఏర్పటు చేసుకోవాలి.మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100/112 కి గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లు, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా %ణూూxూ% 100/112కి సమాచారం అందించాలని సూచించారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

బుధవారం 20 ఆగష్టు 2025 quicktodaynews.com



# వినతి పత్రం అందజేత

## ఆశావర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి, పదోన్నతులు, బీమా తదితర సమస్యలు పరిష్కరించాలి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి.



**శివ్వంపేట ఆగష్టు 19 (క్విక్ టు డే న్యూస్)**

ఆశ వర్కర్లకు రూ.18 వేలు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, పదోన్నతులు బీమా, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం శివ్వంపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్ పవన్ కి వినతి పత్రం అందజేశారు. 2023 సెప్టెంబర్, అక్టోబర్ నెలలో ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె సందర్భంగా ఉన్నతాధికారులు నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీల విషయమై అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాలేదని ఆయన అన్నారు. గత ధర్నాల సమయంలో రూ.50 లక్షల బీమా, పదోన్నతులు, మట్టి ఖర్చులకు 50 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు, పదోన్నతులు వంటి సౌకర్యాలు కల్పిస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏఎన్ఎం, జిఎన్ఎమ్ ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం, జిఎన్ఎమ్ పోస్టుల్లో పదోన్నతులు కల్పించాలని, వెయిటేజి మార్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె, మేనిఫెస్టో ధర్నాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.బీమా రూ 50 లక్షలు, మట్టి ఖర్చుల కు రూ.50 వేలు అమలు చేస్తూ,ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 10 న ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు, ఏటా 20 రోజుల వేతనం తో కూడిన క్యాజువల్ సెలవులు,6 నెలలు వేతనం తో కూడిన మెడికల్ సెలవులు వర్తింపచేయాలని కోరారు. %ూచీజ్మూచీజ% తదితర టార్గెట్లను రద్దు చేయాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఆశరంగం మండల అధ్యక్షులు గోపమ్మ, కార్యదర్శి రేణుక,మాధవి,స్వప్న,సునంద,లక్ష్మి, పద్మ,హారిత,అనుసుజా, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలి

## ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కార్యదర్శి



శివ్వంపేట మండలంలో నూతన కళాశాల కమిటీ 21 మందితో ఏర్పాటు చేశారు అనంతరం ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ముఖ్యంగా శివ్వంపేట మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం లేక అలాగే విద్యార్థులకు సరిపడా గదులు సరిపడ టీచర్స్ లేక తీరా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే విద్యార్థులకు సరిపడా ల్యాబ్స్ ఇతర సౌకర్యాలు లేవు తక్షణమే ఈ సమస్యలను ఎస్ఎఫ్ఐ కళాశాల నూతన కమిటీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తుంది. లేనియెడల శివ్వంపేట మండలంలో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ ఎస్ఎఫ్ఐ తూప్రాన్ డివిజన్ సెక్రెటరీ ఆంజనేయులు తదితరు విద్యార్థులు పాల్గొన్నారు

# సోషల్ మీడియా దుష్ప్రచారాలపై కఠిన చర్యలు

## అవసరమైతే చట్టం తేవడానికి వెనకాడం

## వైసిపి దుర్మార్గపు ప్రచారాలను అడ్డుకుంటాం

## హెూంమంత్రి వంగలపూడి అనిత



**అమరావతి, ఆగస్టు19 (క్విక్ టుడే న్యూస్):**

సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండిరగ్ కమిటీ ఏర్పాటు-చేసి నిజానిజాలు పరిశీలిస్తాం అని హెూంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపానేతల్లో మార్పు రాలేదని అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటు-కా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలన్నారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసని హెూం మంత్రి అన్నారు. 14 నెలల కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టామని.. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారామె. వీటిని చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలతో ఎదురుదాడి చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీపై హెూంమంత్రి అనిత తీవ్ర విమర్శలు చేశారు. అబద్ధాలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీ హయాంలోనూ అవే అవాస్తవాలను ప్రచారం చేశారని దుయ్యబట్టారు. ఉదయం లేచింది మొదలుకొని అమరావతి మునిగిపోయింది అని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో నిర్మాణాల వద్ద పునాదుల వద్ద కాస్త నీరు చేరవా అని ఆమె ప్రశ్నించారు. నెగిటివ్ యాంగిల్‌లో సోషల్ మీడియాలో ప్రొజెక్ట్ చేయడం దారుణమన్నారు. అమరావతి మహిళా రైతులు నాడు బయటకు వచ్చి పాదయాత్రలు చేసి అమరావతిని నిలబెట్టారని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ అమరావతిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ హెూంమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మునిగిపోతుంది.. పొన్నూరు వైపు నీటిని డైవర్ట్ చేశారని అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని అనిత ఫైర్ అయ్యారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఇటీవల మరణించిన కుటుంబాలకు

# బియ్యం ఆర్థిక సహాయం అందజేత

## మాజీ సర్పంచ్ మోత్కూరు రవీంద్ర చారి





**తొర్రూరు ఆగస్టు 19(క్విక్ టుడే న్యూస్)**

తొర్రూర్ మండలం లోని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గుర్తూరు గ్రామంలో ఇటీవల మరణించిన పిల్లి ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించి గంగపుత్ర సంఘం సభ్యులతో కలిసి వారి దశదినకర్మకు 50కేజీల బియ్యాన్ని మరొకరు మహమ్మద్ అబ్బాస్ కుటుంబానికి 41 రోజు దశదినకర్మకు 50 కేజీల బియ్యం హార్థిక సహాయం చేసిన గ్రామ మాజీ సర్పంచ్ మోత్కూరి రవీంద్ర చారి,సొసైటీ చైర్మన్ పిల్లి నాగరాజు గంగపుత్ర అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల రంగయ్య, ఉపాధ్యక్షులు ఏర్పుల సాగర్, యూత్ అధ్యక్షులు పంజాల మురళి గౌడ్, కాంగ్రెస్ పార్టీకి దైవ సమానులైన సీనియర్ నాయకులు యూత్ నాయకులు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు యువజన నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 2025 సభ్యత్వ నమోదు సమయానికి పూర్తి చేయాలి

## తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాశ్






**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు20 (క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, తెలంగాణ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాశ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఐడిఓ కాంప్లెక్స్, అంతాయిపల్లి వద్ద జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా బాడీ పదాధికారులు, యూనిట్, ఫోరం అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సభలో రవి ప్రకాశ్ మాట్లాడుతూ.. 2025 సభ్యత్వ నమోదు సమయానికి పూర్తి చేసి సంఘ బలం మరింతగా పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కలెక్టరేట్ లో బోనాలు (ఆగస్టు 21), వినాయక చవితి (ఆగస్టు 27) వేడుకలను ఉద్యోగులు, కుటుంబ సభ్యులు అందరూ కలసికట్టుగా పాల్గొని, సంప్రదాయాన్ని నిలబెట్టుకోవాలని, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఇందుకోసం వేడుకల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి, ప్రతి కార్యక్రమం విజయవంతం అయ్యేలా సమష్టిగా పనిచేయాలని ఆయన అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం, మొండి వైఖరి ప్రదర్శించడం వల్ల ఉద్యమ కార్యాచరణ తప్పనిసరి అయిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగులుఉపాధ్యాయులుపెన్షనర్ల హక్కుల సాధన కోసం జిల్లా స్థాయిలో చైతన్య సదస్సులు నిర్వహించనున్నట్లు, అలాగే రాష్ట్ర స్థాయిలో అక్టోబర్ 12న హైదరాబాదులో "చలో హైదరాబాద్" పేరిట లక్ష మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొనే భారీ "జంగ్ సైరన్" సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, కోశాధికారి శేషసాయి గిరికాంత్, వివిధ యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్, అక్షయ్, నజీమా, వేణు గోపాల్, భాస్కర్ , మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు19 (క్విక్ టుడే న్యూస్):**

ఖరీఫ్ సీజన్ లో రైతుల నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధ్యక్షతన అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో ప్యాడి యాక్షన్ ప్లాన్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్ రైతుల నుండి ప్యాడి కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, జిల్లాలో 14 ప్యాడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వాటికి అవసరమైన ఖాళీ సంచుల సమీకరణ, పీపీసీల వద్ద తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, షెడ్ల ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం, మిల్లుల వద్ద గన్నీలు, రవాణా వాహనాలు సిద్ధంగా ఉంచడం, రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్యాడి ని విక్రయించే విధంగా పారదర్శక చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ అధికారులు ప్యాడి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సరైన అవగాహన కల్పించి, క్రమపద్ధతిలో టోకెన్లు జారీ చేయాలని, సివిల్ సప్లైస్ శాఖ అధికారులు మిల్లర్లతో సమన్వయం చేస్తూ ప్యాడి రవాణా మరియు నిల్వలో ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ముందస్తు సూచనలు ఇస్తూ తేమ శాతం 17శాతం లోపే ప్యాడి ని తీసుకురావాలని, అధిక తేమ ఉన్న పంటను తీసుకురావడం వలన రైతులకు నష్టాలు కలగవచ్చని అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో పౌరసఫరాల సంస్థ జిల్లా మేనేజర్ %ూ%.సుగుణ బాయి, సివిల్ సప్లైస్ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, జిల్లా సహకార శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రం

## వేల కథనాలకు సరిసాటి ఓ చిత్రం

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంలో ఆలపాటి

**విజయవాడ, ఆగస్టు19 (క్విక్ టుడే న్యూస్):**

ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రమని.. వేల కథనాలకు సరిసాటి అని.. చరిత్రలో ఎన్నో చిత్రాలు ఇప్పటికీ మన మనసుల్లో పదిలంగా ఒదిగాయని, ఫొటో జర్నలిస్టులు భావితరాలకు ఫొటోల రూపంలో విలువైన విజ్ఞానాన్ని అందించే కార్యసాధకులని ఆంధ్రప్రదేశ్ సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు. 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధప్రదేశ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ (ఏపీపీజేఏ) ఆధ్వర్యంలో నగరంలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీ-లకు మొత్తం తొమ్మిది రాష్ట్రాల నుంచి స్పాట్ న్యూస్, జనరల్ కేటగిరీలో 552 ఫొటోలు రాగా 50 ఫొటోలకు బహుమతులు లభించాయి. వీటికి సంబంధించిన ఫొటోగ్రాఫర్లకు సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జర్నలిస్టు, ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ తన బాల్యం నుంచి ఫొటోగ్రఫీ అంటే ప్రత్యేక ఆసక్తి అని.. ఫొటోగ్రఫీ పోటీ-ల్లో గెలుపొందిన ప్రతి చిత్రం స్ఫూర్తిదాయకం, సందేశాత్మకమని పేర్కొన్నారు. ప్రతి సందర్భంలోనూ ఓ ప్రత్యేక కోణం తారసపడుతుందని.. ఆ సందర్భాన్ని పదున్కెన ఆలోచనలతో పట్టు-కొని దృశ్య రూపం ఇవ్వడంలోనే ఫొటోగ్రాఫర్ల చతురత ఉంటు-ందన్నారు. ది టెర్రర్ ఆఫ్ ది వార్, ది వల్చర్ అండ్ ది లిటిల్ గర్ల్ వంటి ఫొటోలు సృష్టించిన సంచలనాన్ని వివరించారు. ఫొటోగ్రఫీ పోటీ-ల్లో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచ వ్యాప్త ఫొటోగ్రాఫర్ల ఐక్యతను, వారి ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా జరుపుకుంటు-న్న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం దోహదం చేస్తోందని సురేష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లోనూ.. లోటుపాట్లు- ఉంటే సరిదిద్దడంలోనూ ఫొటో జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ఎన్నో వర్గాలు భాగస్వాములవుతున్నాయని.. ఈ క్రమంలో ఫొటో జర్నలిస్టులు కూడా కీలక భాగస్వాములే అని పేర్కొన్నారు. ఎంతో ఓపికతో నిబద్ధతతో ఫొటోగ్రాఫర్లు తీసిన చిత్రాలు మనిషి మెదళ్లను కదిలిస్తాయని, అంతటి మహత్తర శక్తి చిత్రానికి ఉంటు-ందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీ-ల్లో విజేతలుగా నిలిచిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్టు పీవీ కృష్ణారావు, సీనియర్ ఫొటో జర్నలిస్టులు సీహెచ్‌వీ మస్తాన్, సీహెచ్ నారాయణరావు, ఐ అండ్ పీఆర్ శాఖలో సీనియర్ ఫొటోగ్రాఫర్‌గా సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న వీవీ ప్రసాద్‌లను సత్కరించారు.